పరలోకం

[కథ]

శ్రీ జి. సూర్యనారాయణ

ఈయేడాది యుద్ధంమూలంగా శెట్టికి విపరీతమైన లాభం వచ్చింది. వస్తువులధర తనవుకొన్నధరకు మూడునాలుగు రెట్లు యెక్కువయిపోయింది. దానిమీద కూడా లాభంవేసి, తూకంబేధంచేస్తే విపరీతమైన లాభం వచ్చింది. అలాభంయంగు తను చెల్లించవలసే ముడుపులు, 'మామూళ్లు' నిర్లక్ష్యంగా కనిపించాయి శెట్టికి.

దేశానికి యుద్ధభయం యెక్కువౌతూన్న కొద్దీ శెట్టికి దైవభక్తి యెక్కువయింది. గత సంవత్సరమంతా తప్పకుండా ప్రతిమంగళవారం ఆంజనేయస్వామిని దర్శించి తనను తనధనాన్ని మారణయంత్రాలనుండి రక్షించమని ప్రార్థించేడు--కాని శెట్టికి సంతుష్టిలేకపోయింది భగవంతుణ్ణిసైతం దిగ్భ్రమ చెందించి, అతని దయూరసాన్ని తనమీదకు మళ్లించే ఒక మహాకార్యాన్ని పూనేడు, గురువుల సలహాపైన. దేవాలయ అర్చకులు, గురువులు, అతని సంసిద్ధత దైవభక్తి చూచి మురిసిపోయేరు.

ఆరోజున ఆలయంలో స్వామివారి విగ్రహానికి,గర్భగుడికి బంగారుపూత వేయిస్తారు. మన్నుకూడా బంగారమంతప్రియంగా నున్న ఈరోజుల్లో అంతబంగారం శ్రీ స్వామివారి కర్పించగలిగిన ధన్యుడు శెట్టిని తెలియగానే, చాలామంది అతని అదృష్టానికి ఈర్ష్యపడ్డారు.

"క్రిందటిజన్మలో పెట్టిపుట్టేడు. అందుకే ఈజన్మలో యింత అదృష్టం పట్టింది. ఈజన్మలో యింత చేస్తున్నాడు యిక వచ్చే జన్మలో చెప్పాలా" అన్నాడు ఒకభూత భవిష్యద్వర్తమానాల నెరిగిన పండితుడు. ఆరోజు మధ్యాహ్నం సంతర్పణ- సాయంకాలం పళ్ళ-శ్రీస్వామివారి తరుపున అర్చకులు శెట్టిగారికి కృతజ్ఞత తెలియచేసి అతన్ని దీవించింది. తరువాత ఒకసుప్రసిద్ధ వేశ్యయొక్క నృత్యం- యిదీ కార్యక్రమం. సంతర్పణ మహాఘనంగా జరుగుతూంది. కొన్నివేలమంది బ్రాహ్మణులు, విద్వాంసులు, పండితులు వచ్చి, శ్రీ స్వామివారి ప్రసాదాన్ని ఆరగిస్తున్నారు. ఆ ప్రదేశం వడ్డనవాళ్లకేకలతోను, బ్రాహ్మణుల స్తోత్రపాఠాలతోను, భగవన్నామ సంకీర్తనలతోను మిన్నుముట్టుతూంది. అపరాత్రరుడు యెంత ముండివాడైనా దీనికి చలించక తప్పదని రూఢిగా చెప్పేడు ఒకభగవత్తత్వవేత్త. సంతర్పణ ముగిసింది. సభ ప్రారంభమయింది- సభికులు ఒక్కొక్కరే వచ్చి శెట్టిగారి త్యాగబుద్ధిని, దైవభక్తిని కొనియాడటం మొదలెట్టేరు. ఒకకవి శెట్టిగారిని అభినందిస్తూ పద్యాలు వ్రాసి చదివేడు.

లోతుకు దిగి కాంతి గోల్పోయినవజ్రం, యెన్నాళ్లనుండో నూనెమొగ మెరక్కపిక్కపోయిన జుట్టు వీపు నంటుతూన్న కడుపు, మాసిపోయిన చింకి బట్టలతో ఆలయద్వారందగ్గరకు వచ్చేడు బిచ్చగాడు. వాడిని చూస్తే ఈనాడు మారణయంత్రాలకు బలియాతూన్న అభాగ్య మానవకోటియొక్క ప్రతిబింబమా అనిపిస్తుంది. "బాబయ్యా! భోజనంపెట్టిస్తారా?" దీనంగా అడుగుతున్నాడు పక్కనున్నవాడిని. అతను వినిపించుకోలేదు- లేక భగవద్ధ్యానంలో వినికూడా వినినట్లు నటించాడో-బిచ్చగాడు, మరోసారి అమాటలే కొంచం గట్టిగా అన్నాడు. మాటలు కష్టంగా వస్తున్నాయి.

"ఏంరా? మాలవెధవా! గుడిలో కొచ్చిస్తున్నావ్"

అని ఉరిమేడు పూజారి లోపలనుంచే "బాబూ! హరిజనుడ్నికాను—" యింకా యేదో సమాధానం యివ్వబోతున్నాడు బిచ్చగాడు.

"హరిజనుడు-వెధవలు-వీళ్లందరూ హరిజనులు-హరిని ఉద్ధరిస్తారు" అని చీత్కారం చేశాడు పూజారి చేతులు త్రిప్పుతూ.

"గట్టిగా అనకండి. యిప్పుడు వాళ్లదే రాజ్యం" అని తన వ్యంగ్యాన్ని ప్రదర్శించుకున్నాడు పక్కనున్న పెద్దమనిషి. బిచ్చగాడు కొంచంమారంగా తొలగి నిల్చున్నాడు.

నృత్యం ప్రారంభమయింది. చక్కగా అలంకరింపబడున్నవేశ్య, వాయిద్యాల మ్రోతతో తన సన్నటిగొంతుక కలిపి, శ్రావ్యంగా కీర్తన ఆలాపించింది. ఆమె గజ్జల చప్పుడుకి ఆలయమంతా ప్రతిధ్వనిస్తూంది- చాలామంది సభికులు తన్మయత్వంలో మునిగిపోయేరు.

బిచ్చగాడు, తన ఆకస్మికరుచిపోదానుని గానంవింటూ నృత్యం చూస్తున్నాడు. కాని కడుపులో ప్రేగులు నృత్యంచేస్తూ గానం పుట్టిస్తున్నాయి. "బాబూ రెండు రోజులనుండి తిండిలేదు. పట్టెడన్నం వేయించండి" అన్నాడు తిరిగీ.

"వెధవా! ఎప్పుడూ తిండిగోలేగాని, ఒక నిముషమేనా పరమాత్మచింత లేదు" అని కోప్పడ్డాడు ఒక పరమాత్మచింతనా తత్పరుడు, 'ఛీవ్' అని గట్టిగా తేన్పుతూ.

"వెధవ తాగేడు- చూడండి ఆక్టు" అన్నాడు ఒక మద్యపాన నిషేధమూర్తి, చుట్ట పారేసి గుడిలో ప్రవేశిస్తూ.

"మరేం పని! ఊరుమీద పడితిరడం - తప్పత్రాగి గెంతడం" అని విమర్శించాడు ఒక పెద్ద మనిషి, భోజనం యెక్కువవడం చేతకాబోలు ఆయాసపడుతూ.

"బాబూ! కడుపులో ప్రేగులు కొరకొర లాడుతున్నాయి" అని యింకొంచం గట్టిగా అన్నాడు తేలిపోతూన్నమాటలతో పూజారి అతికష్టంమీద వేశ్యమీద నున్న తనకళ్లు వాడిమీదకి మళ్లించి "వెధవా! చెప్తే నీక్కాదూ? మాహారాజులా అన్నీ అయిపోయాక వచ్చి, స్వామివారికి భోగం జరుగుతూంటే అల్లరచేస్తావా- పాపిష్టివెధవలకి యెప్పుడూ ఐహికవిషయాలేకాని పరలోకధ్యాస ఉండదు" అని గర్జించాడు.

"అంతే! అజ్ఞానం!" అని వ్యాఖ్యానం చేశాడు శెట్టి.

"ఎక్కడో ఆచార్లగారివంటి పండితులకి, శెట్టిగారివంటి భక్తాగ్రేసరులకి తప్ప, అందరికీ ఉంటుందా పరలోకధ్యానం. పూర్వ జన్మకృతంగాని యిప్పటికిప్పుడు రాగలదా?" అని ముగించాడు యిందాకటి విద్వాంసుడు.

అంతేమంది రింత గొప్పగా మాట్లాడుతూన్న పరలోకమే యిక తనకు శరణ్యమని నిట్టూరు దేరేడు బిచ్చగాడు.

వాయిద్యాల మ్రోతలో, కాళ్లగజ్జలు ధ్వని చేసుకుంటూ నృత్యం చేస్తున్నదివేశ్య "ఛేష" అన్నాయి సభికుల నోంతుకలు పరలోకచింతతో—

ఆటమధ్య

శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావు



మొదటి యెత్తులు గడచిన తర్వాత ఆట యేవిధంగా సాగాలి? దీనికేమైనా నియమాలున్నాయా ? ఈప్రశ్నల కొక్కటే సమాధానం.ఎవరి ప్రజ్ఞావిశేషం, ఊహాశక్తిప్రకారం వారి ఆట సాగవలసిందే కాని మొదటియెత్తులలో వున్నటువంటి నియమలు మధ్య ఆటలోకూడా ఉన్నాయని చెప్పటానికి వీల్లేదు. నియమా లేమీ లేవనీ చెప్పటానికి వీల్లేదు. ఏ ఆటగాడు యెక్కువ యెత్తులవరకూ ఊహించి వ్యూహము పన్నగలిగితే, ఆతడిఆట పైచేయిగా ఉంటుంది. ఇక్కడే నిపుణుడైనవానికీ, అనుభవం తక్కువైనవారికీ గల తేడా ఉంటుంది. అంతే కాదు.

ఒక ప్రత్యేకపరిస్థితిలో ఆట సాగించటంసందర్భంలో ఆటగాడికి కొత్తవారికీ యింకొక భేద ముంది. ఆటగాడైనవాడు యెదిరిబలంలో ఉన్న బలహీనాన్ని ఘటుక్కున కనిపెట్టి, దానిమీదకు దాడి తీయడానికి పునాదులు వేస్తాడు.

మధ్య ఆటలోని నియమ సూత్రాలను గురించిన సంగతు లింకొక వారానికి వదిలి, యీవారం కొయల కలయికలలో గల నిపుణ్యాము, ఆటలో దానికుండే ప్రాధాన్యతను గురించి కొద్దిగా పరిశీలిద్దాము. ఇది వరకు నేర్చుకొన్న మొదటి యెత్తులు ఆట మధ్యరంగంలోకి మనల్ని తీసికొని వెళ్లుతున్నాయి. ఇక్కడినుంచి ఆట సాగించే కొయల బలాబలాలే కాకుండా కొయల విన్యాసము, రాజుయొక్కపరిస్థితి, కొయల కొపు, నిక్కాపులు గమనించవలసి యుంటుంది. మంత్రిపైపు బలాబలాలు, బంట్లకలయికలు, విడిబంట్లు, జంట బంట్లు రాజు యిరకాటమైన గడిలో ఉండటం యివన్నీకూడా దాడి తయారుచేయుటంలో ప్రాముఖ్యతి వహిస్తాయి. కొయల బలాబలాలు సమానంగానే ఉండవచ్చు. కాని ఒక బలానికి రెండవబలానికి కొయలవిన్యాసంలోను, టెంపోలలోనూ విపరీతమైన తేడా ఉండవచ్చు. ఈతారతమ్యాలను ఆటగాడు గ్రహించి ఆయా అవకాశాలను వినియోగించుకొని పైచేయి సంపాదిస్తాడు. అవసరమైతే కొయల విన్యాసంకొరకు జంతువులనైనా బలియిచ్చి చేతికి పట్టు చిక్కించుకొంటాడు. చిక్కినపట్టుసడలించకుండా చూచుకొని ఆటను జయప్రదంగా ముగించటమే చదరంగంలోని విశేషము.

ఈక్రింది ఉదాహరణ గమనించదగినది.



తెలుపు

ఇరుపక్షాలబలాలు లెక్కకు సమానంగా ఉన్నాయి. తెల్లకొయకు మంత్రితో ఆరు జంతువులు, ఏడుబంట్లూ ఉన్నాయి. నల్ల బలానికి అంతే. కాని కొయల విన్యాసంలో భేద మున్నది. నల్లమంత్రి యిరుక్కొని పోయిఉంది. ఎటు వినియోగింపబడటానికీ వీలులేని స్థితిలో ఉంది. తక్కిన కొయలు కూడా బాగా ముందుకు రాలేదు. తెల్ల నుర్రంమీదకు నల్లబంటు పగ వచ్చింది. నుర్రాన్ని తియ్యగానే నల్లరాజుకోట ప్రవేశిస్తుం దని ఊహించవచ్చు.

ఆట యీక్రిందివిధంగా సాగింది.

1.	గు మ6†	బ+గు
2.	బ+బ	శ. రా శ8
3.	శ ఏ6!	శ. మ4
4.	ఏ+శ	గు+ఏ
5.	మ. రా4†	గు. రా2
6.	గు. మ2	ఏ ఏ2
7.	ఏ. రా1	ఏ గు1
8.	మ. రా శ4	గు. శ2
9.	శ+శ	ఏ+శ
10.	మ. శ6	రాజీనామా.

నల్లరాజును కోట ప్రవేశించకుండా చేయటానికి తెల్లబలం నుర్రాన్ని బలియిచ్చి నల్లకొయల యిరకాటాన్ని అద్భుతంగా అవకాశం తీసుకొంది. 2 యెత్తులో నల్లరాజు కోట ప్రవేశించాలంటే కొంతశ్రమపడటానికి సిద్ధపడవలసి వచ్చింది.

1.	గు మ6+	బ+గు
2.	బ+బ	0—0
3	బ+శ	మ+బ
4.	శ మ6	

తర్వాత శ+ఏ.

అప్పటికీ తెల్లబలాన్దే పైచెయ్యిగా ఉండిపోతోంది.

ఫ్రెంచి డిఫెన్సు

తెలుపు	నలుపు
1. బ. రా4.	బ. రా3
2. బ. మ4	బ. మ4
3. గు. మ శ8	గు. రా శ8
4. శ. గుర్	బ+బ
5. గు+బ	మగు-మ2
6 శ. మ3	శ. రా2
7. గు+గు	గు+గు
8. గు. శ8	బ. శ4
9 బ+బ	శ+బ
10. మ. మ2	మ. మగు3
11. 0—0—0	శ+బ

(4) చదరములను వృత్తములుగా మార్చుట.

(5) సర్డ్స్ (Surds)

(6) వృత్తములను చతురస్రములుగా మార్చుట (ఆదిలోని హిందువులు II = 3,0044 అని కనిపెట్టిరి)

(7) చిన్న చతురస్రములను సంకలనము వలన పెద్దవిగాచేయుట.

(8) సమానాంతర చతుర్భుజ వైశాల్యము పరిశోధనలు గూడావారు చాలా దూరము ఆలోచించి చేసినవి.

ఆర్యభట్టుడు (క్రీ॥ శ॥ 476) ఈ క్రిందివాటిని లెఖగట్టెను.

(1) త్రిభుజ వైశాల్యము.

(2) వృత్తవైశాల్యము.

(3) సమానాంతర చతుర్భుజ వైశాల్యం

(4) వృత్తములోని న్యాసార్ధము పొడుగు. ఆర్యభటుడు II విలువ చాలఖచ్చితముగా ఇచ్చాడు.

II = $\frac{62832}{20000}$ మరియు వృత్తము వైశాల్యం II r^2 II విలువ యూరోపులో 15వ శతాబ్దం వరకు తెలియదు.

...చాలా ప్రమాదకరమైనవలాభేం. నల్లబలం ముందు రాజును జాగ్రత్తచేయవలసింది.

11.	...బ.మ ఏ8	బాగానే ఉండేది.
12.	రా ఏ - శ1	శ.శ4
13.	గు - రా8	శ.రా2
14.	బ రాగు4	

బహుశా నల్లకాయ 14 ఎత్తులో కోట కట్టుతుందని ఊహించి వుంటుంది తెల్లబలం. అప్పుడు 15. శ×గు; శ×శ 16. ఏ×శ; బ×ఏ; 17 మ,ఏ6, బ.శ4 18 బ×బ.— తెల్లకొయ కిప్పుడు కావలసినంత వీలు చిక్కుతుంది.

14.....		బ. రా ఏ3

ఇప్పుడు మంచి తమాషాపరిస్థితి యేర్పడింది. జాగ్రత్తగా గమనించతగింది కూడా. నా. రా. ఏ బంటుకు బదులు మంత్రి ఏడుగు బంటును జరిపి సిద్ధంగా ఉన్న శకటువుహాను తప్పించవలసింది.

15.	శ.ఏ4.	గు×బ?

ముందువచ్చే ప్రమాదాన్ని గ్రహించకపిచ్చి ఆలోచన చేసింది నల్లబలం.

16.	శ×శ	ఆడితే గు×గు ఆడవచ్చును.
16	గు×గు	ఆడితే శ×శ ఏదైనా బంటు ఊరికే వస్తూంటే యెందుకు పోనివ్వాలి? ఇదే ఆలోచనగా కన్పిస్తుంది. కాని,
16.	శగుర్†	

దీంతో ఆట నిర్ణయం తేలిపోయింది.

రాజు జరిగినట్లయితే 17 శ×శ†, రా×శ 18. ఏ×బ+ఆటకట్టు. కాని 16 లో నల్లకాయ శ. మ2 ఆడితే, అప్పటికీ,

17.	మ×శ+,	18 మ×శ+
19	మ×బ+,	20 శ.మ3 ఆటకట్టు.
16.		మ×శ
17.	మ.మ8†	

తర్వాతి యెత్తుతో ఆటకట్టి చక్కగాను, సాహసంతోను ఆడిన ఆటల్లో ఒకటి.

15-వ సమస్యకు కీలకం

ఈ సమస్యకు, తెల్లరాజు శకటు 2 లోని బంటును శకటు 4 లోనికి వేయడమే కీలకమైన యెత్తు (ఎన్. వేంకటరావుగారు మదిర రెండవ యెత్తులో ఆ బంటుతో నల్లరాగు 4 లో వున్న నల్లనుర్రాన్ని చంపి తెరచి రాజు ఆటకట్టు. దీనిని తప్పించుకోడానికి నల్లబలం ఏ యెత్తువేసినాగూడ,దాని కనుగుణమగు తెల్లబలపు యెత్తులవలన నల్లబలం ఆటకటుతుంది.

16-వ సమస్య

నలుపు



తెలుపు

నల్లరాజును కదపటానికి గడిలేదు. తెల్లకొయడి రెండెత్తులలో గెలవాలి.

హిందువుల శాస్త్రాన్నత్యం

గణిత శాస్త్రం

"వెం చా శా"

ఈనవీనకాలంలో మనం చదువుకున్న గణితశాస్త్రం, ధ్రువరూపుగానీ దానితత్వముగానీ హిందువులదేగాని గ్రీకులది కానేకాదు. డిమార్గన్ చెప్తున్నాడు:— "హిందువుల గణితశాస్త్రం గ్రీకులదానికన్నా చాల గొప్పది" అని. ప్రాచీనకాలంలోని హిందువులు లెక్కలు బాగా వేయగలిగిన వారు. ఈశాస్త్రంలో ఎంతెంత పెద్దసిద్ధాంతాలు కూడ వాళ్లకు మంచినీళ్లప్రాయంగా వుండేవి.

ఈశాస్త్రానికి మూలములైనవి రెండు హిందువులే కనిపెట్టినారు.

(1) సంఖ్యల గుర్తులు.

(2) డెసిమల్ పద్ధతి.

ఈరెంటూ లేందే గణితశాస్త్రం అంగుళం కదలదు.

'అంకెలు-సంఖ్యలు' భారతదేశంలో 3వ శతాబ్దము (క్రీ॥ పూ॥) నుండే ఉపయోగములో నుండెడివి. అని అశోకనిశిలాశాసనాల్లోగూడ వుపయోగింపబడెను (256 B.C) నవీనులు వాటిని అరబ్బీకు సంబంధించినవి అంటున్నారు. డెసిమల్ పద్ధతి ఆర్యభట్టునికి బ్రహ్మగుప్తునికి బాగా తెలుసు. (క్రీ॥ శ॥ 476, క్రీ॥ శ॥ 598-660) భాస్కరాచారి (1114) దానిని బాగా వర్ణించాడుకూడా. 'వ్యాసభాష్యం'లో రసాయనిక మార్పులు మొదలైనవి గణితశాస్త్రంమూలంగా ఋజువు పర్చబడినవి. 'వ్యాసభాష్యం' కాలము క్రీ॥ శ॥ అరవశతాబ్దం దాటలేదని చెప్పవచ్చును. కాబట్టి డెసిమల్ పద్ధతి అరబ్బులకన్నా గ్రీకులకన్నా (అనగా వారిరచనలకుముందే) ముందే హిందువులకు తెలుసు. సారసములు కూడ అంకెలశాస్త్రం హిందువులదగ్గరినుంచే నేర్చుకున్నారు. క్రీ॥ శ॥ 705లో కూడా వారు సంఖ్యలకు గుర్తుగా అక్షరములనే వుపయోగించెడివారు. సింధునుండి ఒకసారి అక్కడికి 773లో మనవరీలు వెళ్లినపుడు అక్కడి ముసల్మానులు వీరిదగ్గరినుంచి డెసిమల్ పద్ధతి మొదలగునవి నేర్చుకున్నారు. అల్బరూనీ (1038) (Alberuni) వ్రాశాడుకూడా "మేంప్రస్తుతం వుపయోగించేసంఖ్యలగుర్తులు హిందువులవే" అని. ఈశాస్త్రాన్నే యూరోపియనులు 12-వ శతాబ్దంలో సారసములదగ్గరినుంచే నేర్చుకున్నారు. ఇటలీవర్తకుడు లయోనార్డో (Leonardo) అక్కడ చదువుకుని వాళ్లశాస్త్రంతో పరిచయం చేసుకున్నాడు. అతను 12: 2లో "Liber Abbali" అనేగ్రంథం వ్రాశాడు. ఇదేమొదలు హిందూశాస్త్రం యూరోపులో అడుగుపెట్టబడ్డం. అతను, అక్కడ వున్నప్పుడు, ముసల్మాన్ శాస్త్రజ్ఞుడు మ్యూసావ్రాసిన గ్రంథాన్ని చదివాడుకూడా.

క్రీస్తుశకముఆరంభంరోజుల్లో చైనీయులు కూడా మన డెసిమల్ పద్ధతిని అవలంబించి వాళ్లపద్ధతిని మార్చుకున్నారు. వాళ్లు అంకెలు పైనించి క్రిందకు వ్రాసేవారు. హిందువులు ఎడమనించి కుడివైపుకు వ్రాస్తారు.

[బీజగణితము.]

'Algebra'

పేరు అరబ్బులదైనా శాస్త్రం మనది. కెజోరి (Cajori), మొదటి గ్రీకు బీజగణితశాస్త్రజ్ఞుడు డయోఫాన్టస్, బీజగణితములోని ప్రాథమికవిషయములు హిందువులనుండి నేర్చుకున్నవే అని అంటున్నాడు. హాన్‌కెల్ (Hankel) కూడా ఒకవిధంగా చూస్తే బీజగణితము కనిపెట్టినది హిందువులే అని అంటున్నాడు. హిందువులశాస్త్రంలోని మొదటివిషయములు బాగా పరిశీలించి-ఆవిధంగా ఆశాస్త్రానికి ఆధారభూతు డైనాడుకూడా ఒకహిందూశాస్త్రజ్ఞుడు. ఆయనపేరే ఆర్యభట్టుడు. ఆయన జన్మం పాటలీపుత్రంలో (క్రీ॥ శ॥ 476)

మొట్టమొదటట్లో హిందువులది ప్రాథమికబీజగణితమే. 5వ శతాబ్దం మొదలూ 12వ శతాబ్దంవరకూ ఈశాస్త్రంలో హిందువులు బాగా పరిశోధనలు సాగించారు. అని 18వ శతాబ్దాలో కనిపెట్టబడినవాటి కంటేకూడా గొప్పవని చెప్పవచ్చు. ఈ కాలపు శాస్త్రజ్ఞులు ఇదివరకు తెలిసిన విషయములే మళ్లీ మళ్లీ కనిపెట్టున్నారు అని చెప్పవలసివస్తుంది. ఇతరదేశాల్లో కూడ కొంతవరకు, ఈశాస్త్రం విషయంలో హిందువులమీద ఆధారపడవలసి వుంటుంది. చైనాలో మన పద్ధతులు చదువుకున్నారని విలియమ్స్ చెప్తున్నాడు.

సమీకరణాల్లో అన్ని విధాలూ హిందువులే కనిపెట్టారు.

బీజగణితంలో మూడు ముఖ్యమైన విషయాలు మనని మెచ్చుకుంటూ వ్రాస్తున్నాడు, కూర్‌బ్రూక్.

1. భాస్కరుని బీజగణితంలో (12వ శతాబ్దం) పైతాగరస్ సిద్ధాంతాన్ని ఋజువుపర్చడం రెండు విధాలుగా వున్నది. అందులో మొదటిదే 17, 18 శతాబ్దాలో వాలస్ వుపయోగించినది.

2. మొదటి తరగతికి చెందిన సమీకరణములు. అది 1624 లో మెజహ్రిక్ చెప్పాడు.

3. 18వ శతాబ్దంలో యూలర్ చెప్పిన రెండవ తరగతి సమీకరణములు, లెఖలు, 1000 సంవత్సరములనాటి హిందువులవి.

సామాన్యభిన్నములు, లవము హారము మొదలగునవి భాస్కరుడు కనిపెట్టాడు. ఆయన వర్గములమీదకు గుర్తు కూడా కనిపెట్టాడు. ఇది 16వ శతాబ్దంవరకూ యూరోపులో తెలియలేదు.

ఈక్రిందివానిని భాస్కరుడు ఋజువు చేశాడు.

X + 0 = 0

0 = 0

0 0 = 0

X ÷ 0 = (infinity)

రేఖాగణితము

ప్రాథమిక రేఖాగణితము బౌధ్ధాయనుడు, ఆపస్తంభుని 'సుల్వసూత్రములు' లో కనుగొనవచ్చును. వేదకాలంనుండి కూడా కొన్ని సంగతులు కనుగొనవచ్చును. ఈవిషయంలో అసలు, అప్పటికి గ్రీకులచేద ఆధారపడియుండలేదని చెప్పవచ్చును. వేదకాలమునాటి వారు కనిపెట్టిన వాటిలో (కొన్ని వారుతీర్చిన సమస్యలు) కొన్ని ఈ దిసువ పేర్కొనబడును:—

(1) పైతాగరస్ సిద్ధాంతం

(2) చతురస్రములను గీయుట

(3) సరళరేఖకు ఏ బిందువునుండి యైన లంబముగీయుట

గర్భాశయం బలప్రవర్ధ ఔషధము
సుందరి సతి (రిజిస్టర్డు)
స్త్రీల సమస్త వ్యాధుల కిది దివ్యౌషధము. ఋతుదోషములు, ఋతుసమయమున బాధ, నడుమునొప్పి, పొత్తికడుపునొప్పి, కణతలనొప్పి, ఋతుప్రావమున అనారోగ్యకరమగు రంగు, మైలఎక్కువగా యగుట మున్నగునవన్నియు సుందరి సతి సేవించిన నిర్మూలమగును. సీసా ఖరీదు రు. 1-4-0. 3 సీసాల ఖరీదు రు. 3-6-0 కమిషను లందరివద్ద దొరకును.
మదరాసులో దాదా అండ్ కంపెనీ, అప్పా అండ్ కంపెనీలలో దొరకును.
Dave Chemical Works, Kalbadevi, BOMBAY,2.

ప్రసిద్ధమైన హీరా టానిక్
వ్యర్థమైపోవు మీ ప్రాయమున్ను బలమున్ను పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైన మూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది
దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అల్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.
మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనము, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రరోగములకు సంబంధమైనరోగములు, ఆయాసము, ఆకలి లేక యుండుట, కడుపునొప్పి, మలబంధమున, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన లేస్లు, ఇడియూగాక మూత్రము సరిగా పోకయుండుట, ముట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు ఇతర ముట్టు సంబంధమైన కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.
మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు పేహజాడ్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.
ఏయియే రోగము లేక యుండెడి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెల చిడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.
40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 8-4-0
పోస్టుఖర్చు రు. 0-10-0 (మూడు బుడ్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజీ లేదు.)
గంభీర్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్,
బెంగళూరు సిటి.

రు 500 లు బహుమతి
సిద్ధశక్తికవచ
దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తుకు ఒక అండగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రూ 2-12-0.
అసత్యమని ఋజువు చేయువారూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమగువో వెల వాపసు చేయబడును. 11 (2-124)
SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.LAHORE)

పటుత్వము, ధాతుపుష్టి శక్తినొసంగుటలో 68 సంవత్సరముండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:-శ్రీనివాస మెడికల్‌స్టోరు, సార్కులోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య సెట్టి, జనరల్ మర్చెంటు, ఒంగోలు.

గర్భనిరోధము
"రహత్" మూడు దినములు వాడిన జీవితమున్నంతకాలము గర్భోత్పత్తి బాధనుండి విముక్తులను చేయును. గ్యారంటీ పత్రముతో పాటు ఖరీదు 5-8-0. 10 మిల్లింగులు.
Dr. S. H. KHAN, 42, A. P. Church gate St Fort Bombay, Phone 21343

= మెక్‌సోల (రిజిస్టర్డు) =
ఎంతకాలము నుండి నిలిచియున్నను ఒకరోజుకే బహిష్టు నక్రమముగా యగును. గర్భనిరోధమునకు గ్యారంటీ. పోస్టేజీతో నవరు రు. 2-8-0. బాబులు అంగ్లమున వ్రాయుము.
Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

గవర్నమెంటు రిజిష్టర్డు.
బహిష్టు గర్భధారణవల్ల లేక యే కారణంవల్ల నిలిచిపోయినా "ఋతు (ప వర్తినిని" (గవర్నమెంటు రిజిష్టర్డు) నిరపాయంగా ఒక రోజులో స్రావము చేకూర్చును. రూ. 2-8-0
సంతాన నిరోధం-"ప్రదాతి" - గ్యారంటీగా సంతానం కలుగకుండా చేయును. శాశ్వతమునకు రూ. 3/-, తాత్కాలికం రూ. 1/8/-
విగోరిన్ దారుఢ్యాన్నిచ్చును. గోల్పోయిన జీవశక్తిని చేకూర్చి, నుండెను, నరములకు బలం కలిగించును. అతిత్వరలో స్వదృఢమైన రక్తాన్ని పుష్కలంగా కలిగించును. రూ. 2-12-0
ఆస్కోలా కోరింత దగ్గులకు, పురాణ దగ్గులకు, రొమ్ముపడిశాలకు, శ్వాసకోశవ్యాధులకు వెంటనే నుణమిచ్చును. రూ. 2-8-0
వరిబీజము వి. మైలు బాధ వగైరాలు పోగొట్టి మామూలు సైజుకు లావు తగ్గించును. రూ. 2-8-0
పోస్టేజి 0-12-0 వేరు.
Kaviraj R. N. Chakravorty, (A, M,) Ayurvedsastry,
24, Debendra Ghose Road, Bhowanipur Calcutta Phone South 308.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో., వైనాబజారు, మద్రాసు. అర్వన్ అండ్ కో., 174, బ్రాడ్వే, మదరాసు.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును
విజయ సింధూరము
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

గుణమేచెప్పగలదు
కుముదు
స్త్రీల కుసుమ ఋతుబద్ధము ఋతుశూల వ్యాధులకు కుముదు
గర్భాశయరోగనివారిణి
ఈశ్వరఫార్మసీ,మద్రాసు

మదనకామేశ్వరలేహ్యం
A WONDER MADAN KAMESWAR LEHYAM P.C.A & CO. PERIDEPI
మేహము, నిద్రా, కళ, నిస్తేజత, శుక్ల నష్టము, అలసట గలుగును హరించి మిక్కిలి బ్రహ్మవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు డబ్బాలును. 20 తులములు డబ్బి రు. 1/12. అ. పి. రు. 0-9-0. శ్యాటలాను ఉచితము.
పి. కె. ఏ. అండ్ కంపెని, ఆయుర్వేదసమాజం, పెరిదేపి,(నెల్లూరుజిల్లా)

రూ. 1000 బహుమానము
మెన్సోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల యెంతకాలము అగిపోయిన ఋతుస్రావమునైనా ఒక్కరోజులో సుదర్శనమగును. వెల రు. 5-8-0. మెన్సోలైఫ్ స్పెషల్ : బాధ లేకుండ ఋతుశూలమును తిరిగి సమకూర్చును. ఖరీదు రు. 12-4-0 100% గ్యారంటీ.
దంపా: కంటేళ్లదాకా చిడ్డలు పుట్టకుండా వుండడానికి వూపిమందు. వెల రు. 10-4-0. శాశ్వతంగా చిడ్డలు పుట్టకుండుటకు వూపిమందు వెల రు. 17-4-0.
ఈ మందులలో యేదైనా పనిచెయ్యలేదని ఋజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి. 3(2-79)
KAVIRAJ L. SINGHA (A, Pt.)
Gowalmandi, LAHORE.

మెన్సోల్ గవర్నమెంటురిజిష్టర్డు. ఋతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గంటలలోనరిచేస్తుంది. ఖరీదురు 2/8. పి.పి. 11 అ. ఇంగ్లీషులో వ్రాయుడు. ఏజెంటులకు టి.పి.పి. అంగీకరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd,